Digital, tmedia.net.in

# టీ-మీడియా

tmedia.net.in
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక :336
పేజీలు : 5

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

మంగళవారం 01/09/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




# మూడు విభాగాలుగా రాష్ట్రం





## ⏭ విభజించి అభివృద్ధి చేస్తున్నాం : రేవంత్ రెడ్డి

**టి మీడియా , ఆగస్టు 31 , హైదరాబాద్ బ్యూరో :**
విద్య, ఉపాధి అవకాశాలకు హైదరాబాద్ ఆశ్రయమిచ్చిందని, అన్ని పరిశ్రమలు హైదరాబాద్‌కు వచ్చినందునే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రణాళికబద్ధంగా రాష్ట్రంలో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామని, రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.అంబర్‌పేట–మూసారాంబాగ్ మధ్య మూసీ నదిపై నిర్మించిన హైలెవల్ బ్రిడ్జిని సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వీహెచ్, ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం అంబర్‌పేటలోని స్పోర్ట్స్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం పాల్గొన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ, మల్కాజ్‌గిరి, సైబరాబాద్ కార్పొరేషన్ల కొత్త లోగోలను సీఎం ఆవిష్కరించారు.

డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కట్టించారా? రాష్ట్ర అభివృద్ధి కోసమే తెలంగాణ రైజింగ్ విజన్–2047 పాలసీని తీసుకొచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. వరదల్లో మూసీ వంతెన కొట్టుకుపోయినా అప్పటి ప్రభుత్వం సహాయం చేయలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉన్న వాళ్లు ఎందుకు వంతెన నిర్మించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన వచ్చిన రెండేళ్లలోనే బ్రిడ్జి నిర్మించి ప్రారంభించామని తెలిపారు. అప్పులు, అవినీతి తప్ప కేసీఆర్? హయాంలో చెప్పుకునేందుకు ఏముందని రేవంత్ రెడ్డి విమర్శించారు.

కేసీఆర్ రాజీనామా చేయాలి
ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకు రూ.1.24 కోట్ల జీతం తీసుకున్నారని, ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ కోసం ప్రభుత్వం రూ.22 కోట్లు ఖర్చు చేసిందని రేవంత్ రెడ్డి తెలిపారు. వెయ్యి రోజులుగా ఫామ్‌హౌస్‌లోనే ఉన్న వ్యక్తికి జీతభత్యాలు అవసరమా? అని ప్రశ్నించారు. పని చేయకుండా ప్రజల సొమ్ము తింటున్న ప్రతిపక్షనేత వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేయాలి.

"ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకు రూ.1.24 కోట్ల జీతం తీసుకున్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ కోసం ప్రభుత్వం రూ.22 కోట్లు ఖర్చు చేసింది. వెయ్యి రోజుల్లో రూ.22 కోట్ల ప్రజల సొమ్మును కేసీఆర్ తీసుకున్నారు. రూ.22 కోట్ల ప్రజల సొమ్ము తిన్న వ్యక్తి ఒక్కనాడు కూడా ప్రజల కోసం బయటికి రాలేదు. బంధువులు చనిపోతే వెళ్లారు, మనవడి కోసం ఆస్పత్రికి వెళ్లారు కానీ ప్రజల కోసం ఏనాడు బయటికి రాలేదు. అంతకు ముందు సీఎంగా కేసీఆర్, ఆయన కుటుంబం వేల కోట్లు తిన్నారు. అసెంబ్లీకి రాని, ప్రజలను కలవని ఎమ్మెల్యేకు ప్రభుత్వ సొమ్ము తినే అర్హత ఉందా?. వెయ్యి రోజులుగా ఫామ్‌హౌస్‌లోనే ఉన్న వ్యక్తికి జీతభత్యాలు అవసరమా?. పని చేయకుండా ప్రజల సొమ్ము తింటున్న ప్రతిపక్షనేత వెంటనే రాజీనామా చేయాలి. సెప్టెంబర్ 6వ తేదీలోపు కేసీఆర్ రాజీనామా చేయాలి.. ప్రభుత్వ సొమ్ము తిరిగి చెల్లించాలి" – రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

విల్లాలు, (మిగతా 2లో)

# భక్తుల మంచినీళ్ల కోసం రూ.3.31 కోట్లు



## ⏭ ఆడిట్ విభాగం అభ్యంతరం

**టి మీడియా , ఆగస్టు 31 , విజయవాడ :**
దుర్గగుడిలో గత ఏడాది జరిగిన దసరా, భవానీ దీక్షల విరమణ వేడుకలకు తరలివచ్చిన భక్తులకు మంచినీటి ప్యాకెట్లు, బాటిళ్ల రూపంలో పంపిణీ చేసినందుకు రూ.3.31 కోట్లు అయ్యిందంటూ విజయవాడ నగరపాలక సంస్థ నుంచి దుర్గగుడికి బిల్లులు పంపించారు. ఈ రెండు వేడుకలకు కలిపి గత ఏడాది తాము రూ.10 కోట్లు ఖర్చు పెట్టామని వెంటనే ఇవ్వాలంటూ నగరపాలక అధికారులు చెప్పారు. ఐతే మంచినీటికి రూ.3.31 కోట్లు ఏంటంటూ ఆడిట్ విభాగం అభ్యంతరం వ్యక్తం చేసింది. దీని ఫలితంగా, మిగిలిన రూ.6 కోట్లు చెల్లించినప్పటికీ, ఈ నిర్దిష్ట నీటి బిల్లుకు సంబంధించిన చెల్లింపును దేవస్థానం నిలిపివేయడంతో రెండు విభాగాల మధ్య వివాదం తలెత్తింది.

భారీ బిల్లుల చూపిస్తున్న సిబ్బంది
దసరా వేడుకలను దుర్గగుడిలో నిర్వహించేందుకు ఏటా రూ.15 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తారు. క్యూలైన్లు, కౌంటర్లు, షామియానాలు, కేశఖండన శాల, పోలీసులు, ఉద్యోగులు, ఇంజినీరింగ్ పనులు అన్నింటికీ కలిపి ఈ రూ.15 కోట్లను వినియోగిస్తారు. కానీ నగరపాలక సంస్థ మాత్రం వేడుకల నిర్వహణకు దేవస్థానం ఎంత వెచ్చిస్తోందో దానితో సమానంగా తామూ ఖర్చు పెట్టామని అంటోంది. దసరా విధులకు ఇతర శాఖల నుంచి వచ్చే సిబ్బందికి సంబంధించిన ప్రయాణ భత్యం, కరువు భత్యం బిల్లులను మాత్రమే దేవస్థానం చెల్లిస్తుంది.దఈ సందర్భాలలో విధులకు హాజరయ్యే వేలాది మంది పోలీసు సిబ్బంది కోసం, ప్రతి పండుగకూ ఒక కోటి రూపాయల మొత్తాన్ని కేటాయిస్తారు. కానీ నగరపాలక సంస్థ మాత్రం భక్తుల కోసం తాము విజయవాడలో ఎక్కడెక్కడో ఏవేవో ఏర్పాట్లు చేశాం, మజ్జిగ పంచాం, బిస్కెట్లు ఇచ్చామంటూ భారీగా బిల్లులు పెడుతోంది. (మిగతా 2లో)

# వివాదం లేకుండా రైతుకు భూమిని అప్పగించాలనేదే మా లక్ష్యం



## ⏭ మంత్రి పొంగులేటి

**టి మీడియా , ఆగస్టు 31 , హైదరాబాద్ బ్యూరో :**
తాము అధికారంలోకి వచ్చాక భూ తగాదాలు అన్నీ పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ధరణిని బంగాళాఖాతంలో వేశామని, భూ భారతి తెచ్చామని వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో సబ్‌స్టేషన్ ప్రారంభించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి రూ.4.6 కోట్లతో మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇనుగుర్తి, దంతాలపల్లి, సీరోలులో తహసీల్దార్ కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీతక్క, వేం నరేందర్ రెడ్డి, (మిగతా 2లో)

# బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు

## ⏭ 11మంది మృతి, పలువురికి గాయాలు



**టి మీడియా , ఆగస్టు 31 , కౌశాంబి :**
ఉత్తర్‌ప్రదేశ్‌లో భారీ పేలుడు తీవ్ర విషాదాన్ని నింపింది. కౌశాంబి జిల్లాలోని ఓ బాణసంచా తయారీ కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ప్రయాగ్‌రాజ్‌లోని ఎస్‌ఆర్‌ఎన్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పేలుడు ధాటికి ఫ్యాక్టరీతో పాటు చుట్టుపక్కల ఇళ్లు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. శిథిలాల కింద మరికొందరు చిక్కుకుని ఉండొచ్చన్న అనుమానంతో సహాయక బృందాలు ముమ్మరంగా గాలింపు చేపట్టాయి.

అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, కౌశాంబీ జిల్లా పిప్రి పోలీస్ స్టేషన్? పరిధిలోని మనోరి గ్రామంలో ఈ ప్రమాదం జరిగింది. మనోరి పవర్ హౌస్? సమీపంలో ఉన్న బాణసంచా ఫ్యాక్టరీలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. పేలుడు తీవ్రతకు ఫ్యాక్టరీ భవనం పూర్తిగా దెబ్బతినడంతో పాటు పక్కనే ఉన్న ఐదు నుంచి ఆరు ఇళ్లు కూడా కూలిపోయాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీ పరిసరాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. పేలుడు ధాటికి పలువురికి గాయాలయ్యాయి. తొలుత గాయపడిన 11 మందిని మెరుగైన చికిత్స కోసం ప్రయాగ్?రాజ్?లోని ఎస్?ఆర్?ఎన్? ఆస్పత్రికి తరలించారు. (మిగతా 2లో)

# వెలిగొండ బంగారు కొండ అవుతుంది



## ⏭ సీఎం చంద్రబాబు

**టి మీడియా , ఆగస్టు 31 ,వెలిగొండ:**
వెలిగొండ బంగారు కొండ అవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మాట ఇచ్చి నిలబెట్టుకున్నామని, ప్రాజెక్టు పూర్తి చేశామని చెప్పారు. కృష్ణమ్మ తెచ్చామని, కరవును తరిమికొడుతున్నామని తెలిపారు. '30 ఏళ్లకు మునుపు చంద్రబాబు అనే నేను 1996 మార్చిన భూమిపూజ చేశా, 30 సంవత్సరాల తర్వాత మొదటి దశ ప్రారంభించి జాతికి అంకితం చేశానని స్పష్టం చేశారు. వెలిగొండ సాగునీటి ప్రాజెక్టు తొలి దశను ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు.2019లో గొడ్డలి పార్టీ రాకతో వెలిగొండ (మిగతా 2లో)

# రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులు

## ⏭ నిబంధనలు సడలించే యోచనలో కేంద్ర ప్రభుత్వం!

**టి మీడియా , ఆగస్టు 31 , ఢిల్లీ బ్యూరో :**
భారత్‌లో రక్షణ తయారీ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు విదేశీ పెట్టుబడుల్ని ఆకర్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక మార్పుల దిశగా ఆలోచిస్తోంది. రక్షణ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను సడలించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ విషయంపై డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ సంబంధిత పరిశ్రమల భాగస్వాములతో సంప్రదింపులు నిర్వహిస్తోంది. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం చూస్తే రక్షణ రంగంలో 74 శాతం వరకు ఎఫ్‌డీఐని ఆటోమేటిక్ రూట్‌లో




అనుమతిస్తున్నారు. అంటే దీని కోసం ఎలాంటి ముందస్తు అనుమతులు (మిగతా 2లో)

# మూడు విభాగాలుగా రాష్ట్రం

(మొదటి పేజీ తరువాయి)
ఫామ్‌హౌస్‌లు కట్టుకోలేదు బీఆర్ఎస్ హయాంలో అంబర్‌పేట్‌లో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కట్టించారా? అని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో ఎక్కడా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టలేదని, ఇళ్లు కట్టినా పేదలకు ఇవ్వలేదని దళారులకు ఇచ్చారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంబర్‌పేటలో పదెకరాల్లో ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు. బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు చెరువు లేకుండా బతుకమ్మకుంటను చెరబట్టారని విమర్శించారు. ఆక్రమణలు తొలగించి బతుకమ్మకుంటను మళ్లీ ఆడబిడ్డలకు బహుమతిగా ఇచ్చామని, దీనిని మళ్లీ చెరబట్టేందుకు సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బతుకమ్మకుంటను కబ్జా చేసిన సుధాకర్‌రెడ్డి వెనుక ఉన్నదెవరో ఆలోచించాలని కోరారు. చెరువుల్లో ఆక్రమణలు తొలగిస్తున్నామే తప్ప వాటిలో విల్లాలు, ఫామ్‌హౌస్‌లు తాము కట్టుకోలేదని వెల్లడించారు.

తీరనున్న ట్రాఫిక్ కష్టాలు

అంబర్‌పేట-మూసారాంబాగ్ మధ్య మూసీ నదిపై ఈ 400 మీటర్ల పొడవైన హైలెవల్ బ్రిడ్జిని రూ.52 కోట్ల నిధులతో నిర్మించారు. ఈ వంతెన ప్రారంభం కావడంతో చాదర్‌ఘాట్ వంతెనపై ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గనున్నాయి.

## వివాదం లేకుండా రైతుకు భూమిని అప్పగించాలనేదే మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)
బలరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లేనిపోని విమర్శలు చేస్తున్నారు

తుంగతుర్తి, కేసముద్రంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేటప్పుడు కులం, మతం, పార్టీ ఏమీ అడగమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామంలో ఓట్లే అడగమని తేల్చి చెప్పారు. అబద్ధాలరావు తమపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. తలకిందులుగా తపస్సు చేసినా ప్రజలు బీఆర్?ఎస్? నేతలను నమ్మరన్నారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

వివాదం లేకుండా రైతుకు భూమిని అప్పగించాలనేదే తమ లక్ష్యమన్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి, 125 ఏళ్లుగా తెలంగాణలో భూ సర్వే జరగలేదని తెలిపారు. ఎక్కడ కమీషన్లు వస్తాయో అక్కడే పదేళ్ల పాటు పని చేశారని ఆరోపించారు. సున్నా వడ్డీకి ఎంత మొత్తం ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, నిరుద్యోగ యువతకు అండగా ఉన్నామని, ఖాళీ పోస్టులు భర్తీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి సంక్షేమ పథకాన్ని పేదవాడి గుమ్మం వరకు చేరుస్తున్నామని, పదేళ్లు మీరేం చేశారో? వెయ్యి రోజుల్లో తాము ఏం చేశామో? ప్రజలే చెబుతారని పేర్కొన్నారు.

## వెలిగొండ బంగారు కొండ అవుతుంది

(మొదటి పేజీ తరువాయి)
ప్రాజెక్టుకు గ్రహణం పట్టిందని చంద్రబాబు విమర్శించారు. 2024లో వెలిగొండకు పట్టిన గ్రహణం వీడిందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం 2.77 శాతమే పనులు చేశారన్నారు. నిర్వాసితుల కోసం జీవో ఇచ్చి అరకొర చెల్లింపులతో మోసం చేశారని మండిపడ్డారు. వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసినట్లు డ్రామాలాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ ప్రచారాలతో కరవు రైతుల జీవితాలతో ఆడుకున్నవారిని ఏమనాలని చంద్రబాబు ప్రశ్నించారు.2024 ఎన్నికల్లో మోదీ, పవన్, తాను కలిసి రాష్ట్ర పునర్నిర్మాణంపై మాట ఇచ్చామని చంద్రబాబు గుర్తు చేశారు. తమపై విశ్వాసం ఉంచి ఎన్నికల్లో తిరుగులేని ఆధిక్యమిచ్చారని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల ఏపీకి అన్నీ ప్రయోజనాలేనని తెలిపారు. మోదీ సహాయం మిత్రుడు పవన్ సహకారంతో ముందుకెళ్తున్నామన్నారు. కరవుతో పోరాడిన రైతన్నకు కృష్ణా జలాలతో స్వాగతం పలికామని చంద్రబాబు వెల్లడించారు.వాన కోసం ఆకాశం వైపు చూసిన రైతుల బాధలు చూశాం. బోరు వేస్తే నీళ్లు పడక అప్పుల్లో కూరుకుపోయిన కుటుంబాలను చూశాం. పనులు దొరక్క ఊరు విడిచి వెళ్లిన కూలీలనూ చూశాం. ఇక ఆ పరిస్థితులు ఉండవు ఫ్లోరైడ్ అనే పదం మరచిపోతాం. వెలిగొండ ప్రాజెక్టుకు భూములు త్యాగం చేసిన ప్రజలకు పాదాభివందనం చేస్తున్నా. కరవుపై గెలవాలన్న సంకల్పంతో ముందడుగు వేశాం. వెలిగొండ అంటే ఫ్లోరైడ్ కష్టానికి ముగింపు. కరవు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్రని' చంద్రబాబు వ్యాఖ్యానించారుశ్రీశైలం ప్రాజెక్టులోని కొల్లం వాగు నుంచి నీటిని గ్రావిటీ ద్వారా తెస్తున్నాం. 53 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం కలుగుతుంది. రూ.10,200 కోట్ల ప్రాజెక్టు వ్యయంలో రూ.7,983 కోట్లతో మొదటి దశ పూర్తిచేశాం. 18.8 కిలోమీటర్ల మేర జంట సొరంగాలు, 21.8 కిలోమీటర్ల ఫీడర్ కాల్వల పనులు పూర్తిచేశాం. 48 రోజుల్లోనే 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్లు పరిహారం అందించాం. ఆర్థికంగా కష్టాలున్నా మీ బాధలు గుర్తించి అదనంగా మరో రూ.169 కోట్లు చెల్లిస్తున్నాం. కటాఫ్ డేట్ పెంచి 18 ఏళ్లు నిండిన యువత ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున ఇస్తున్నామని' చంద్రబాబు తెలిపారు.నల్లమల సాగర్ నుంచి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీరిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. సెప్టెంబర్‌లో లక్ష కోట్ల గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టులో మార్కాపురాన్ని భాగం చేశామన్నారు. వెనుకబడిన ఈ ప్రాంతం పొరుగు జిల్లాలకు పోటీగా నిలుస్తుందని చెప్పారు. వెలిగొండ తొలి దశతో ఆగము ఫేజ్ 2 కూడా 2028కి పూర్తి చేస్తాం. 2047 స్వర్ణాంధ్రకు అందరూ సిద్ధమని సంకల్పించాలని చంద్రబాబు పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కు భూమి పూజ చేసిన చైర్మెన్



**టీ మీడియా, ఆగస్టు 30, పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణం అర్హులైన పేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు .సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డుకు చెందిన రేష్మ బేగం జమీల్ అబ్దుల్ హడేకారి వరలక్ష్మి కీ శే కృష్ణాజిలకు నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ భూమిపూజ చేసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సొంత స్థలం ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు వార్డుల్లో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేశామని నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని అన్నారు ఇళ్ల నిర్మాణ బిల్లుల నగదు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకే జమ అవుతుందని దళారులను నమ్మి మోసపోవద్దని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్లు హరి శంకర్ నాయుడు జములమ్మ వార్డ్ ఆఫీసర్లు విష్ణు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం పి డి వో కార్యాలయంలో ప్రజావాణి

**టీ మీడియా, ఆగస్టు 31 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణములోనీ మండల ప్రజా పరిషత్ (ఎం పి డి వో)కార్యాలయంలో సోమవారం ప్రజావాణి ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఎం పి డి వో బి వెంకటేష్ వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో ప్రజల నుండి 4 పిర్యాదులు అందుకున్నారు వాటిలో ఒకటి మున్సిపాలిటీ శాఖకు మరో మూడు రెవిన్యూ శాఖకు సంబంధించినవి ఎం పి డి వో మాట్లాడుతూ సమస్యలకు త్వరగా పరిష్కార మార్గం చేస్తామని పిర్యాదుదారులకు భరోసా ఇచ్చారు ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి పై పట్టణ గ్రామాల ప్రజల అవగాహనకు మీడియా వారు సహకరించాలని కోరారు



# భక్తుల మంచినీళ్ల కోసం రూ.3.31 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)
ఈ వ్యయం అసలు దేవాదాయ శాఖ పరిధిలోనే ఉండడం లేదు. వేడుక అంతా అయ్యాక మా నుంచి ఎంత బిల్లు వస్తే అంత మీరు చెల్లించాలన్నట్టుగా నగరపాలక అధికారుల తీరు ఉంటోంది.

అమ్మవారి ఆదాయం వృథా

దసరా ఉత్సవాలు పది రోజుల పాటు, భవానీ దీక్ష ముగింపు కార్యక్రమాలు ఐదు రోజుల పాటు జరుగుతాయి. అదనంగా మరో ఐదు రోజులను పరిగణనలోకి తీసుకున్నా, మొత్తం వ్యవధి ఇరవై రోజులే అవుతుంది. ఈ కాలానికి రూ.10 కోట్ల బిల్లు అంటే రోజుకు రూ.50 లక్షల ఖర్చు అని అర్థం. ఇది అక్షరాలా నీళ్లలా డబ్బును వృథా చేయడమే.భక్తులు అమ్మవారికి సమర్పించిన నిధులను సరైన లెక్కలు లేదా పర్యవేక్షణ లేకుండా ఇంత బాధ్యతారాహిత్యంగా ఎలా ఖర్చు చేస్తారు? నగరవ్యాప్తంగా మజ్జిగ, బిస్కెట్ ప్యాకెట్ల పంపిణీకి సంబంధించిన ప్రాంతాలను నిర్దేశిస్తే, ఆలయ యంత్రాంగమే స్వయంగా ఆ ఏర్పాట్లు చేయగలదు కదా. అలాంటప్పుడు మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకంగా కాంట్రాక్టర్లను నియమించి, భారీ మొత్తంలో బిల్లులు సమర్పించి, అమ్మవారి ఆదాయాన్ని ఎందుకు వృథా చేస్తోంది? ఈ ఏడాది అధికారులు ఖచ్చితంగా ఈ విషయంపై దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు.

# బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి)
అయితే చికిత్స పొందుతూ వారంతా మృతి చెందినట్లు జిల్లా అధికారులు వెల్లడించారు. మరో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన వారిలో పలువురు చిన్నారులు ఉన్నారు. మృతులంతా ఫ్యాక్టరీకి సమీపంలోని ప్రాంతాల్లో నివసిస్తున్నవారేనని అధికారులు తెలిపారు. ఘటనలో 18 మందికి పైగా గాయపడి ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

శిథిలాల కింద మరికొందరా?

పేలుడు ధాటికి సమీపంలోని ఇళ్లు కూలిపోవడంతో పెద్ద మొత్తంలో శిథిలాలు పేరుకుపోయాయి. వాటి కింద మరికొందరు చిక్కుకుని ఉండే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. దీంతో సహాయక బృందాలు శిథిలాలను తొలగిస్తూ గాలింపు కొనసాగిస్తున్నాయి. ఎన్?డీఆర్ఎఫ్, ఎస్?డీఆర్ఎఫ్, పోలీసు, అగ్నిమాపక బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. పదికి పైగా ఫైర్ ఇంజిన్లు, దాదాపు 24 అంబులెన్స్‌లు ఘటనాస్థలిలో మోహరించారు. వైమానిక దళానికి చెందిన 50 మందికి పైగా సిబ్బంది కూడా సహాయక చర్యల్లో భాగమయ్యారు. తొలుత అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం శిథిలాల తొలగింపు, గాలింపు చర్యలను వేగవంతం చేశారు. విద్యుత్ స్తంభాలు, వైర్లకు నష్టం వాటిల్లడంతో విద్యుత్ శాఖ సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. వీలైనంత త్వరగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు. ఘటనాస్థలానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో మణోరి వైమానిక స్థావరం ఉంది.

రైళ్ల రాకపోకలకు అంతరాయం

పేలుడు తీవ్రతతో సమీపంలోని విద్యుత్ స్తంభాలు, హైటెన్షన్ విద్యుత్ లైన్లు దెబ్బతిన్నాయి. మరోవైపు ఘటనాస్థలానికి సమీపంగా ఢిల్లీ-హౌరా రైల్వే మార్గం ఉండటంతో ముందుజాగ్రత్త చర్యగా రైళ్ల రాకపోకలను సుమారు గంటపాటు నిలిపివేశారు. ఘటనాస్థలానికి సమీపంలోకి చేరుకున్న అజ్మీర్-సీల్దా ఎక్స్‌ప్రెస్‌ను మణోరి రైల్వే స్టేషన్ వైపు వెనక్కి పంపించారు. దిల్లీ నుంచి వారణాసి వెళ్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను సయ్యద్ సరావన్ రైల్వే స్టేషన్‌లో నిలిపివేశారు. అనంతరం పరిస్థితిని సమీక్షించి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు.

మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు

ఈ ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రకటించారు.

# రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)
అవసరం లేదు. 74 శాతానికి మించి విదేశీ పెట్టుబడులు రావాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. ముఖ్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం భారత్‌కు అందే అవకాశం ఉన్న సందర్భాల్లో ఈ మార్గం ద్వారా పెట్టుబడులకు అనుమతి ఇస్తున్నారు .ఈ క్రమంలోనే ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న విధానాన్ని మరింత సులభతరం చేయాలా అనే అంశాన్ని పరిశీలిస్తోంది. ఈ అంశంపై వివిధ వర్గాలతో చర్చలు జరుగుతున్నాయని అధికారిక వర్గాలు వెల్లడించాయి. 'కొంత మేర నిబంధనలను సడలించే అంశం కేంద్రం పరిశీలనలో ఉంది.' అని ఓ ఉన్నతాధికారి తెలిపారు. ప్రస్తుతం రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు హోం మంత్రిత్వ శాఖ నుంచి సెక్యూరిటీ క్లియరెన్స్ ఉండాలి. ఇంకా రక్షణ మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలకు లోబడి ఉండాలి. అయితే రక్షణ రంగానికి వచ్చిన విదేశీ పెట్టుబడుల పరిమాణం ఇతర కీలక తయారీ రంగాలతో పోలిస్తే ఇంకా తక్కువగానే ఉంది. ఈ నేపథ్యంలోనే ఎఫ్‌డీఐ నిబంధనల్ని మరింత సులభతరం చేయడం ద్వారా అంతర్జాతీయ కంపెనీలను భారత్‌కు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

పెరిగిన రక్షణ రంగ బడ్జెట్

2020 ఏప్రిల్ నుంచి 2026 మార్చి మధ్య కాలంలో భారత రక్షణ పరిశ్రమలు 32.39 మిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలను ఆకర్షించాయి. దేశీయంగా మేక్ ఇన్ ఇండియాలో భాగంగా రక్షణ తయారీని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వరుస చర్యలు చేపట్టింది. ముఖ్యంగా బడ్జెట్ కేటాయింపుల్ని భారీగా పెంచింది. 2013-14లో రూ. 2.53 లక్షల కోట్లుగా ఉన్న రక్షణ రంగ బడ్జెట్, 2026-27 నాటికి ఏకంగా రూ. 7.85 లక్షల కోట్లకు చేరుకుంది. దీనికి తగ్గట్లుగానే ఎగుమతులు కూడా రికార్డు స్థాయిలో పెరిగాయి. 2013-14 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తుల ఎగుమతుల విలువ రూ. 686 కోట్లుగా ఉండగా, ఇది 2025-26 నాటికి రూ. 38,424 కోట్లకు చేరుకోవడం విశేషం. మరోవైపు 2025-26 ఎగుమతుల్లో చూస్తే ప్రైవేట్ రంగ కంపెనీల వాటా 45.16 శాతంగా ఉంది. దీని విలువ రూ. 17,353 కోట్లుగా ఉంది. రక్షణ రంగ ప్రభుత్వ సంస్థల (ఖ్రూఖ) వాటా 54.84 శాతం. దీని విలువ రూ. 21,071 కోట్లు.

రూ. 50 వేల కోట్ల విలువైన ఎగుమతులు!

రక్షణ ఉత్పత్తుల తయారీ, ఎగుమతులను మరింత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించింది. భారతదేశం 2029 నాటికి రక్షణ రంగంలో ఏటా రూ. 3 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తిని సాధించాలని ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. అదే సమయంలో రూ. 50 వేల కోట్ల విలువైన ఎగుమతులను చేరుకోవడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతోంది. ఈ లక్ష్యాలను సాధించేందుకు దేశీయ తయారీతో పాటు విదేశీ పెట్టుబడులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం కీలకంగా మారనున్నాయి. ముఖ్యంగా రాబోయే ఎఫ్‌డీఐ సడలింపులు ఈ లక్ష్యాలను చేరుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఖీఙ× నిబంధనల్లో ప్రతిపాదిత సడలింపులు అమల్లోకి వస్తే అంతర్జాతీయ రక్షణ సంస్థలకు భారత్‌లో తయారీ యూనిట్లు, సాంకేతిక భాగస్వామ్యాలు, జాయింట్ వెంచర్ల ఏర్పాటు చేసేందుకు మరింత అవకాశం లభిస్తుంది. దీంతో మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు మరింత ఊతం లభిస్తుందని భావిస్తున్నారు.

# తెలంగాణలో గోదావరి పుష్కరాలు

● రూ.1000 కోట్లతో ఘాట్‌ల అభివృద్ధి పనులు



**టి మీడియా , ఆగస్టు 31 , హైదరాబాద్ బ్యూరో :**
గోదావరి పుష్కరాలకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఘాట్‌లను అభివృద్ధి చేసేందుకు రూ.వెయ్యి కోట్లతో ముమ్మర ఏర్పాట్లు చేపట్టారు. ఈ క్రతువులో నీటిపారుదల శాఖ కీలక పాత్ర పోషిస్తోంది. 2027, జూన్ 26 నుంచి జులై 7 వరకు 12 రోజుల పాటు ఘనంగా నిర్వహించే గోదావరి పుష్కరాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కోటి మంది భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భద్రాచలం, పినపాక నియోజకవర్గాల్లో మొత్తం అయిదు చోట్ల రూ.48.9 కోట్లతో స్నాన ఘాట్‌ల నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు మొదలయ్యాయి. రద్దీని అనుసరించి ఇంకా కొంత నిధితో తాత్కాలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తారు. తొలి దశ పనుల కోసం ఇప్పటికే శంకుస్థాపన కార్యక్రమం పూర్తయింది. మిగతా పనులు త్వరలో ప్రారంభించి పుష్కరాలు జరిగే నెల రోజుల ముందు అందుబాటులోకి తేనున్నట్టు ఇంజినీరింగ్, ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు.

పినపాక, అశ్వాపురం మండలాల్లో

2015లో జరిగిన పుష్కరాలతో పోల్చితే ప్రచార సమాచార వ్యవస్థ ఇప్పుడు చాలా వేగంగా పెరిగింది. అప్పటికంటే రోడ్లు, రవాణా మార్గాలు కూడా మెరుగయ్యాయి. కొవిడ్ ప్రభావంతో ఎక్కువ మంది లైఫ్ స్టైల్లో కూడా చాలా మార్పులు సంభవించాయి. టూరిజం, ఆధ్యాత్మిక సంచారానికి ఇప్పుడు అత్యంత ప్రాధాన్యం పెరిగింది. ఈ క్రమంలో వచ్చే పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని అశ్వాపురం మండలం చింతిర్యాల, పినపాక మండలం చింతలబయ్యారం గ్రామాల్లో గోదావరి నది వద్ద రూ.2.25 కోట్ల చొప్పున రూ.4.5 కోట్లతో నూతనంగా ఘాట్‌లను నిర్మించాలని ప్రతిపాదించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవ తీసుకుని వీటిని మంజూరు చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరినట్లు ఆయా వర్గాలు తెలిపాయి. చర్ల మండలంలోను ఒక ఘాట్ ఉంటే జనాభా రద్దీ సమస్యను సులభంగా పరిష్కరించవచ్చని భావిస్తున్నారు.

భద్రాచలం కీలకం

బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న ఘాట్‌ల విశిష్టతను పరిశీలిస్తే ఇందులో భద్రాచలం అత్యంత కీలకం. రాములవారి దర్శనం కోసం వచ్చే భక్తులు పుష్కర స్నానం చేస్తారు. రోజుకి 4 లక్షల మంది భద్రాచలం ఘాట్‌కు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నా గతంలోని పుష్కరాల సమయంలోనే లోనే రోజుకు నాలుగైదు లక్షల చొప్పున జనాలు వచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాటకు అవకాశాలు లేని విధంగా కరకట్ట కింది భాగంలో రూ.కోటితో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సర్వీస్ రోడ్డును నిర్మించేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. రూ.17.6 కోట్లతో జిల్లాలో పలుచోట్ల రోడ్లు, భవనాల శాఖ రోడ్లను నిర్మించేందుకు టెండర్‌లను ఫైనల్? చేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

భద్రాచలంలో పుష్కరాలు కీలకం

పుష్కరాలకు భద్రాచలం ఆలయానికి కలిపి ప్రభుత్వం రూ.351 కోట్ల నిధులను కేటాయించింది. వీటిలో మొదటి విడతగా భద్రాద్రి ఆలయ అభివృద్ధికి రూ.200.89 కోట్ల నిధులను మంజూరు చేశారు. ఈ నిధులతో భద్రచలం ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణ పనులు కూడా ప్రారంభం అయ్యాయి. ఆలయ ఆగమ శాస్త్రాన్ని అనుసరించి ఆలయ అర్చకులు వేద పండితులు వాస్తు నిపుణులు చెప్పినట్లుగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయాన్ని పునర్నిర్మాణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత మే నెలలో గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంగమంలో అంత్య పుష్కరాలను తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించింది. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసి భక్తుల నుంచి ప్రశంసలు కూడా పొందింది. కాళేశ్వరంలో ఈ అంత్య పుష్కరాలకు ప్రజల నుంచి చాలా ఆదరణ లభించింది.

# ముర్రం దూలయ్య సేవలు మరువలేనివి యుటిఎఫ్

**టీ మీడియా,ఆగస్టు31,చింతూరు:**
ఏజెన్సీ మన్య ప్రాంతంలో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి ఎంతోమంది పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు ముర్రం దూలయ్య అని అతని సేవలు మరువలేనివని చింతూరు యుటిఎఫ్ సంఘ నాయకులు పండా కృష్ణయ్య బ్రహ్మయ్య, కొవ్వాసి ముత్తయ్య. భీమయ్య. కొనియాడారు. సిపిఎం సంతాపం ..ముర్రం దూలయ్య భౌతిక కాయాన్ని సోమవారం సిపిఎం నాయకులు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. దూలయ్య వివాదరహితుడిగా అందరితో కలిసి సోదర భావంతో ఉండే వారిని వృత్తిపట్ల నిబద్ధత. నిజాయితీగా విధులు నిర్వహిస్తూ తన పిల్లలను కూడా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగేలా క్రమశిక్షణతో వ్యవహరించాలని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమం లో



సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు. విఆర్ పురం ఎంపీపీ కారం లక్ష్మి. పోనెమ్ ప్రదీప్. సి సం సురేష్. పల్లపు వెంకట్. ఎం రాజయ్య. మల్లేష్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం



### ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

**టీ మీడియా, అక్టోబర్ 31, దేవరకద్ర:**
మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర మండలం గూరకొండ గ్రామంలో పర్యటించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ను ప్రారంభించి, విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించి, విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు.అనంతరం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.4 లక్షల రూపాయల ప్రొసీడింగ్స్ను అందజేసి, నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు.తదనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజల సంక్షేమం, విద్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# ప్రభుత్వ, చెరువు భూముల

### పరిరక్షణకు ప్రజావాణిలో ఫిర్యాదు

**టీమీడియా. ఆగష్టు 31. కురవి:**
కురవి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 177తో పాటు గడ్డవోని కుంట, పెద్ద చెరువు పరిసరాల్లోని ప్రభుత్వ భూములు, కట్ట, మత్తడి, తూము, అలుగు, కాలువ భూములకు పాత రికార్డు లు పరిశీలించి హద్దులు నిర్ణయించి బహిరంగపరచాలని ఆక్రమణలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ..మండల అభివృద్ధి అధికారి కి కురవి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు దళితరత్న అవార్డు గ్రహీత దైద భద్రయ్య,ఇరుగు వెంకన్నప్రజావాణి కార్యక్రమంలో సోమవారం ఫిర్యాదు చేశారు.
?ప్రధాన డిమాండ్లు:
?సర్వే నెం. 177యుచెరువు పరిసరాల్లోని ప్రభుత్వ భూములకు సంబంధించి పాత




రికార్డులు, టిప్పన్లు, ఎఫ్.ఎం.బి, సేత్వార్లను సమగ్రంగా పరిశీలించాలని.రెవెన్యూ అధికారులతో సంయుక్త సర్వే నిర్వహించి, ప్రభుత్వ భూమి విస్తీర్ణాన్ని గుర్తించి అధికారికంగా సరిహద్దు రాళ్ళు పాతాలి.?కబ్జా చేసిన వారిని గుర్తించి చట్ట ప్రకారం నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు.ప్రభుత్వ భూముల ఆక్రమణలకు సహకరించిన అధికారులపైనా తగిన విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే మేఘన్న ఆర్థిక చేయూత



**టీ మీడియా, ఆగస్టు 30 ,పెబ్బేరు:**
పెబ్బేరు మండలం లోని రంగాపురం గ్రామంలో ఎస్ సి కాలనీకి చెందిన అడ్డాకుల యాదన్న ఆరోగ్య పరిస్థితి బాగాలేక మరణించడం జరిగింది ఇది తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి ఎం ఎల్ ఏ కు తెలియపరిచారు స్పందించిన ఎం ఎల్ ఏ పార్టీ శ్రేణుల ద్వారా మేఘన్న చేయూతగా 5000 వేల రూపాయలు బాధిత కుటుంబానికి గ్రామ ఉపసర్పంచ్ పెద్దింటి నందీశ్వర్ సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య నాలుగో వార్డ్ నెంబర్ అరుణ బీచుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్ట నాగేంద్రం బెరికి లక్ష్మయ్య సంజీవ్ కుమార్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# నేత్రదానం ద్వారా మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు

### అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**టీ మీడియా,ఆగస్ట్31, ఖమ్మం:**
నేత్రదానం చేయడం ద్వారా మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన నేత్రదాన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు డాక్టర్ పి. శ్రీజతో పాటు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేత్రదాన ప్రాధాన్యత, అర్హతలు, నేత్రదానం సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ఖమ్మం నేత్రనిధి అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి 41వ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న నేత్రదాన అవగాహన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నేత్రదానం చేయండి -- మరొకరి జీవితంలో వెలుగులు నింపండి"లి అనే సందేశంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. నేత్రదానం ఎవరైనా చేయవచ్చని తెలిపారు. కళ్లద్దాలు వాడేవారు, మధుమేహం, బీపీ, ఆస్తమా వంటి వ్యాధులతో బాధపడేవారు, కంటిశుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారు కూడా నేత్రదానం చేయవచ్చని పేర్కొన్నారు. కామెర్లు, ఎయిడ్స్, బ్లడ్ క్యాన్సర్ కారణంగా మరణించిన వారు నేత్రదానానికి అనర్హులని, ఇతర కారణాలతో



మరణించిన వారు ఏ వయస్సులోనైనా నేత్రదానం చేయవచ్చని తెలిపారు.ఒకరి నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు లభించే అవకాశం ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. నేత్రదానం వల్ల మృతదేహం ముఖాకృతిలో ఎలాంటి మార్పు ఉండదని, కంటి పై పొర అయిన కార్నియాను మాత్రమే సేకరిస్తారని చెప్పారు. నేత్రదానం చేసిన వ్యక్తి మరణించిన అనంతరం కుటుంబ సభ్యులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, నేత్రదానం ఒక మహత్తర సేవగా గుర్తించాలని కోరారు.మరణించిన వ్యక్తి నుంచి 6 నుంచి 8 గంటల్లోపు నేత్రాలను సేకరించాల్సి ఉంటుందనిలి అదనపు కలెక్టర్ తెలిపారు. మరణించిన వెంటనే కళ్లను మూసి వాటిపై తడి గుడ్డ లేదా ఐస్ ముక్క ఉంచాలని, తల క్రింద రెండు దిండ్లు ఎత్తుగా ఉంచాలని, ఫ్యాన్ను ఆఫ్ చేయాలని సూచించారు. మరణం సంభవించిన వెంటనే ఖమ్మం నేత్రనిధికి సమాచారం అందించడం ద్వారా సకాలంలో నేత్రదానం చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.తమ చుట్టుపక్కల ఎవరైనా మరణించినప్పుడు వారి కుటుంబ సభ్యులను నేత్రదానానికి ప్రోత్సహించి ఖమ్మం నేత్రనిధికి సమాచారం అందించాలని సూచించారు. సర్వేంద్రియానాం నయనం ప్రధానం -- నేత్రదానం శ్రేష్ఠదానం"లి అనే సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.నేత్రదానం చేసిన వారి భౌతికకాయాన్ని ఖమ్మం పట్టణంలోని ఆసుపత్రుల నుంచి వారి స్వస్థలానికి తరలించేందుకు ఖమ్మం నేత్రనిధి ఆధ్వర్యంలో ఉచిత వ్యాన్ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. అంతిమయాత్ర సమయంలో వైకుంఠధామం వరకు కూడా ఉచిత వాహన సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. నేత్రదానం చేయదలచిన వారు లేదా నేత్రదానానికి సంబంధించిన వివరాల కోసం ఖమ్మం ఐ బ్యాంక్ సెల్ నంబర్లు 9397191919, 9247571995లి నందు సంప్రదించాలని అదనపు కలెక్టర్ సూచించారు. నేత్రదానంపై కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రజలకు అవగాహన కల్పిస్తూ నేత్రదాన ఉద్యమాన్ని మరింత విస్తృతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిబిసిఎస్ డాక్టర్ బి. వెంకట నర్సయ్య, ఆప్తాలమిక్ సిబ్బంది ప్రవీణ్, నరేష్, కౌన్సిలర్ హరిప్రసాద్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పోలీసు అధికారు లు



### జిల్లా ఎస్పీ సన్మానం

**టీ మీడియా,ఆగస్ట్31, భద్రాద్రి కొత్తగూడెం :**
పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పాటు నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సోమవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా 37 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో సేవలందించిన ఏఎస్ఐ పసునూరి నాగరాజు, ఏఎస్ఐ షేక్ మహబూబ్ అలీ, ఏఎస్ఐ చాచు వెంకటేశ్వర్లు పదవీ విరమణ పొందారు. వీరిని జిల్లా ఎస్పీ శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన అధికారులు తమ పోలీసు సేవా అనుభవాలను పంచుకున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. వ్యాయామం, యోగా, ధ్యానం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను కొనసాగించాలని సూచించారు.పదవీ విరమణ పొందిన అధికారులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వం నుంచి రావాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలు సకాలంలో అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్యా నాయక్, ఎస్బి ఇన్స్పెక్టర్ ఇ. శ్రీనివాస్, ఆర్ఐ కృష్ణారావు, పోలీసు అధికారుల సంఘం సభ్యులు, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి



### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**టి మీడియా , ఆగస్టు 31 , ఖమ్మం:**
ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు జిల్లాలో ఉన్న విద్య, వైద్య, ఇతర అంశాలను సూచిస్తూ స ‍వ ం స ‍ ్య ల ం వ రి ష్క రి ం చా ల ని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, జిల్లా పరిధిలో సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు.కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామ పంచాయతీకి చెందిన సంతోష్ లకావత్ గ్రామంలో ప్రత్యేక అధికారి పాలన కాలంలో సుమారు 9 లక్షల రూపాయల వరకు జరిగిన బిల్లుల చెల్లింపులపై సమగ్ర విచారణ, ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిప్యూటీ సీఈఓ ఖమ్మంకు రాస్తూ సెప్టెంబర్ 9 నాటికి విచారణ జరిపి రిపోర్టు సమర్పించాల్సిందిగా అదనపు కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలం తాళ్లూరి వెంకటాపురం గ్రామానికి చెందిన పాశం నాగేశ్వరరావు తన కుమార్తె పాశం ప్రియమణిని లంకపల్లి బిసి గురుకులం నుంచి రెబ్బవరం బీసీ గురుకులం పాఠశాలకు మార్చాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్సిఓ బిసి సంక్షేమ అధికారికి రాస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు.తిరుమలాయపాలెం మండలం తాళ్లచెరువు గ్రామానికి చెందిన జోగుపర్తి బుచ్చమ్మ తన భర్త మరణించిన తర్వాత తనకు తెలియకుండా భర్త పేరు మీద ఉన్న ఆరు ఎకరాల 30 గుంటల భూమి తన కుమారుడు, కోడలు వారి పేరు మీద పాస్ పుస్తకం చేయించుకున్నారని, ఇప్పుడు తన సంరక్షణకు కూడా ఎటువంటి సహాయం చేయడం లేదని తన పోషణ పరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి

**టీ మీడియా, ఆగస్టు 31 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం లోని యాపర్ల గ్రామంలో మండల విద్యాధికారి జయరాములు యాపర్ల ప్రాథమిక పాఠశాలల సందర్శించి విద్యార్థుల యొక్క ప్రగతిని పర్యవేక్షించారు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చే జపాన్ పర్యటనకు ఎంపికైన ఉపాధ్యాయులు మురళి కృష్ణ ని సన్మానించారు ఈ సన్మాన కార్యక్రమంలో యాపర్ల గ్రామ పెద్దలు దాత సూది రెడ్డి నరేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ స్వరాజ్యం బాబురెడ్డి ఎస్సీ ప్రాథమిక పాఠశాల



యాపర్ల ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్ లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఆదివాసి బిడ్డ శిరీష కుటుంబానికి న్యాయం జరగాలి

**⏭ మృతిపై నిష్పక్షపాత విచారణ చేపట్టాలి**

**⏭ తుడుందెబ్బ నేతలు**



**టీ మీడియా,ఆగస్ట్31,సింగరేణి(కారేపల్లి):** కష్టపడి చదువుకొని కుటుంబానికి అండగా నిలవాలనే ఆశయంతో ఉద్యోగ జీవితంలో అడుగుపెట్టిన ఆదివాసి యువతి ఊకె శిరీష జీవితం అర్ధాంతరంగా ముగియడం అత్యంత బాధాకరమని ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర కోశాధికారి కల్తి రాంప్రసాద్,జిల్లా అధ్యక్షుడు బచ్చల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.సోమవారం కారేపల్లిలో వారు విలేకరులతో మాట్లాడుతూ ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన ఊకె శిరీష మృతికి సంబంధించిన పూర్తి వాస్తవాలను వెలికితీసి,ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఘటనలో ఎవరైనా బాధ్యులుగా తేలితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రైమ్ కేర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న శిరీష అనుమానాస్పద మృతి ఆదివాసి సమాజాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.ఆమె మృతికి సంబంధించి పలు అనుమానాలు,ఆరోపణలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో సమగ్ర విచారణ అవసరమని పేర్కొన్నారు.పోలీసులు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా,ఎవరి ప్రభావానికీ లోనుకాకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి శిరీష మృతికి దారితీసిన పరిస్థితులు ఏమిటో ప్రజలకు వెల్లడించాలని కోరారు.బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తుడుందెబ్బ అండగా నిలుస్తుందని నేతలు తెలిపారు.

# భూగర్భ జలాల పెంపునకు పంట కుంటలు దోహదం

**⏭ రేగులగూడెంలో ఫార్మ్ పాండ్ పనులకు శ్రీకారం**



**టీ మీడియా,ఆగస్ట్31,సింగరేణి(కారేపల్లి):** వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు రైతుల సాగునీటి అవసరాలకు పంట కుంటలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని రేగులగూడెం సర్పంచ్ ఈసం మోతీరస్వామి అన్నారు.సోమవారం కారేపల్లి మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలో పంట కుంట నిర్మాణ పనులకు ఆయన శ్రీకారం చుట్టారు.గ్రామానికి చెందిన రైతు ఎల్లబోయిన నాగేశ్వరరావు వ్యవసాయ భూమిలో ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) ద్వారా పంట కుంట (ఫార్మ్ పాండ్) మంజూరు కావడంతో పనులను ప్రారంభించారు.వర్షాకాలంలో వచ్చే నీటిని కుంటలో నిల్వ చేసుకుని పంటలకు అవసరమైన సమయంలో వినియోగించుకోవచ్చని,దీంతో పాటు చేపల పెంపకానికి కూడా ఉపయోగించుకోవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఐదు ఎకరాలలోపు భూమి కలిగిన అర్హులైన రైతులు పంట కుంటల నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకుని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.పంట కుంటలతో నీటి సంరక్షణకు అవకాశం ఉండటంతో పాటు రైతులకు అదనపు ప్రయోజనం చేకూరుతుందన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ,ఫీల్డ్ అసిస్టెంట్ ఈసం భద్రం,గ్రామ పెద్దలు పిట్టల వెంకటేశ్వర్లు,అడప వెంకటేశ్వర్లు,పిట్టల చిన్న వెంకటేశ్వర్లు,మధు,పోలెబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి ఆవరణలో



**⏭ గణపతి 9వ వార్షికోత్సవం**

**టీ మీడియా, ఆగస్టు 31, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి ఆవరణలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ 9వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది.సీఎంవోకిరణ్రాజ్,జీఎంఎన్.రాధాకృష్ణస హకారంతో,డిప్యూటీసీఎంవోమధుకుమార్,సీనియర్ పీవో మదర్ సాహెబ్,మేకల రాజయ్య తదితర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమం, సహపంక్తి భోజనం నిర్వహించారు. అధికారులు, వైద్యులు, సిబ్బంది ,భక్తులు పాల్గొన్నారు.

# ఫోటో ముద్రించాలని తహసిల్దార్ కి వినతి



**టీ మీడియా, ఆగస్టు 31, కూసుమంచి:** కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం స్మార్ట్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ముద్రించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ కూసుమంచి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకు ఉచిత బియ్యం పథకాన్ని అమలు చేస్తుంటే, రాష్ట్రంలో ఇచ్చే స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని ఫోటోను ముద్రించకపోవడం సరికాదన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ మహేందర్ నాయక్, నేలకొండపల్లి మండలం అధ్యక్షుడు పగర్తి సుధాకర్, మండల ఓబీసీ నాయకులు వడ్డెంపూడి నరేష్, నేలకొండపల్లి ఉప అధ్యక్షుడు దీవాకర్, కోటేష్, నితిన్ తదితరులు పాల్గొన్నారు..

# ఆర్కెపి పీఎస్‌ను తనిఖీ చేసిన ఏసీపీ కిరణ్ కుమార్



**టీ మీడియా, ఆగస్టు 31, రామకృష్ణాపూర్:** వార్షిక తనిఖీలో భాగంగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టేషన్ పరిసరాల పరిశుభ్రత,స్వాధీన వాహనాల నిర్వహణ,రిసెప్షన్ రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి, సమస్యలను త్వరితగతినపరిష్కరించాలని ఎస్సై శ్రీధర్‌ను ఆదేశించారు. రికార్డులు,సీసీటీఎన్ఎస్ నమోదును సక్రమంగా అప్‌లోడ్ చేయాలని చెప్పారు.ఈ తనిఖీలో మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. రమేష్ పాల్గొన్నారు.

# బల్లి పడిన నీటితోనే వంట





**⏭ ఏఐవైఎఫ్ ఆందోళన**

**టి మీడియా , ఆగస్టు 31 , చుంచుపల్లి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాబు క్యాంపు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారీకి ఉపయోగించే నీటి ట్యాంకులో బల్లి పడినప్పటికీ అదే నీటితో వంట చేసిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. పాఠశాలలో ఎప్పటిలాగే మధ్యాహ్న భోజనం వండుతున్న సమయంలో విద్యార్థి సంఘం ఏఐవైఎఫ్ నాయకులు వంటశాలను సందర్శించగా ఈ విషయం బయటపడింది. వంటకు వినియోగించే నీటి ట్యాంకులో చనిపోయి, కుళ్లిపోయిన బల్లి ఉన్నట్లు గుర్తించిన ఏఐవైఎఫ్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని ఆరోపిస్తూ పాఠశాల ఎదుట ఆందోళన నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉపాధ్యాయుల పర్యవేక్షణ లోపించిందని, వంట సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని వారు విమర్శించారు.అదేవిధంగా మధ్యాహ్న భోజనానికి వినియోగించే నూనె, కూరగాయల నాణ్యతపైనా వారు అనుమానాలు వ్యక్తం చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఎంఈఓ నీరజను వివరణ కోరగా.. నీటి ట్యాంకులో బల్లి పడిన విషయాన్ని వంట సిబ్బంది గమనించలేదని తెలిపారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని, మధ్యాహ్న భోజనం తయారీపై పర్యవేక్షణ పెంచుతామని ఆమె పేర్కొన్నారు.

# ఏఐవైఎఫ్ నాయకులపై సీపీఐ నాయకుడి దౌర్జన్యం



**⏭ నా ఏరియాలో నా అనుమతి లేకుండా కార్యక్రమాలు**

**టి మీడియా , ఆగస్టు 31 , చుంచుపల్లి :** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంటకు వినియోగించే నీటిలో బల్లి పడిన ఘటనను నిరసిస్తూ పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టిన ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఐ కార్యదర్శి ఎస్కే ఫైవ్ దాదాపై అలాగే 27వ డివిజన్ కార్పొరేటర్ మధ్యల హరితపై సీపీఐ నాయకుడు దుర్గరాశి వెంకన్న దౌర్జన్యం చేశారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఘటనపై నిరసన తెలుపుతున్న ఏఐవైఎఫ్ నాయకులను అక్కడి నుండి వెళ్లిపోవాలని వెంకన్న బలవంతం చేసినట్లు ఆందోళనకారులు తెలిపారు. అంతేకాకుండా “నా ఏరియాలో నా అనుమతి లేకుండా ఆందోళనలు చేస్తే సహించేది లేదు” మీ పదవులను కూడా పీకిచ్చేస్తా అంటూ హెచ్చరించినట్లు చెప్పారు. ఈ ఘటనతో పాఠశాల వద్ద కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో నిర్లక్ష్యంపై ప్రశ్నిస్తే అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ఏఐవైఎఫ్ నాయకులు ప్రశ్నించారు.విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన అంశంపై ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ఎవరూ అడ్డుకోరాదని వారు పేర్కొన్నారు.కాగా, ఈ విషయాన్ని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె ఫైయిం దాదా మాట్లాడుతూ.. తమపై చేసిన దౌర్జన్యంను తమ రాష్ట్ర అధ్యక్షుడు వలీల్లా కాత్రేయ, రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేందర్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

# ప్రజావాణిలో మద్యం పంచాయితీ

**⏭ ‘సిండికేట్’ ఆరోపణలపై అధికారికంగా ఫిర్యాదు**

**⏭ వైన్ షాపులపై తనిఖీలు చేపడతారా..?**




**టీ మీడియా,ఆగస్ట్31,ఆగస్టు 31,సింగరేణి (కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో కొంతకాలంగా దుమారం రేపుతున్న మద్యం ‘సిండికేట్’ ఆరోపణలు ఇప్పుడు ప్రజావాణి మెట్లెక్కాయి.మండలంలో మద్యం వ్యాపారం నిర్వహణపై వస్తున్న ఆరోపణలను నిగ్గుతేల్చాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు అందజేశారు.ఎక్సైజ్ ఎస్సై వసంతలక్ష్మి దరఖాస్తును స్వీకరించారు.మండలంలోని మద్యం దుకాణాలు నిబంధనల ప్రకారమే నడుస్తున్నాయా..?దుకాణాల్లో అధికారికంగా అనుమతి పొందిన వారే పనిచేస్తున్నారా..?మద్యం గ్రామాల్లోని బెల్ట్ షాపులకు ఎలా చేరుతోంది..?ఈ వ్యవహారాల వెనుక సిండికేట్ ఉందంటూ వస్తున్న ఆరోపణల్లో నిజమెంత..?అనే అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఫిర్యాదులో కోరినట్లు సమాచారం.అంతేకాకుండా ఎక్సైజ్ అధికారులు చేపట్టాల్సిన తనిఖీల తరహాలో కొందరు ప్రైవేటు వ్యక్తులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలను సైతం పరిశీలించాలని కోరుతున్నారు.వైన్ షాపుల్లో స్టాక్,విక్రయాలు,సిబ్బంది వివరాలతో పాటు గ్రామీణ ప్రాంతాలకు మద్యం సరఫరా అవుతున్న తీరుపై ఆకస్మిక తనిఖీలు చేపడితే వాస్తవాలు బయటపడే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

**దాడులు జరుగుతాయా..?**

ప్రజావాణిలో నేరుగా ఫిర్యాదు అందడంతో ఇప్పుడు ఎక్సైజ్ శాఖ స్పందనపైనే అందరి చూపు పడింది.ఫిర్యాదును సాధారణ దరఖాస్తుగా తీసుకొని పక్కన పెడతారా..?లేక మండలంలోని మద్యం దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారా..?‘సిండికేట్’ ఆరోపణల వెనుక వాస్తవాలను వెలికితీస్తారా..?అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.ఫిర్యాదుపై నిష్పక్షపాత విచారణ జరిపి అక్రమాలు నిర్ధారణైతే బాధ్యులెవరైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ వ్యక్తమవుతోంది.

# నిషేధిత జాబితా నుంచి తొలగించాలి

● ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించిన సర్పంచ్



**టీ మీడియా, ఆగస్టు 31, అశ్వాపురం:**
మండలంలోని నెల్లిపాక రెవెన్యూ పరిధిలో నిషేధిత జాబితాలో చేర్చిన రైతుల భూములను వెంటనే ఆ జాబితా నుంచి తొలగించాలని నెల్లిపాక సర్పంచ్ మర్రి సంధ్య మల్లారెడ్డి కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో రైతుల తరపున అధికారులకు వినతిపత్రం సమర్పించారు. నెల్లిపాక రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 190, 433, 450, 997తో పాటు మరికొన్ని సర్వే నంబర్లలోని భూములను నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత జాబితాలో చేర్చినట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు.దీంతో ఆయా భూములను రైతులు విక్రయించడం, కొనుగోలు చేయడం సాధ్యం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా సన్నకారు, చిన్నకారు రైతులు తమ కుటుంబ అవసరాలకు భూమిని వినియోగించుకోలేకపోతున్నారని, కుటుంబాల్లో వివాహాలు జరిగినా వారసులకు భూములను బదలాయించలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు భూముల వివరాలను సమగ్రంగా పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ఉన్న భూములను నిషేధిత జాబితా నుంచి తక్షణమే తొలగించాలని సర్పంచ్ మర్రి సంధ్య మల్లారెడ్డి కోరారు

# తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా




**టీ మీడియా, ఆగస్టు 31, దమ్మపేట:**
దమ్మపేట తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం మండల కమిటీ సోమవారం ధర్నా నిర్వహించి, తహశీల్దార్ కార్యాలయం సిబ్బందికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షల రుణ మాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని, భూమి లేని కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని, అర్హులైన ప్రతి కుటుంబంలో మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వం స్థలం ఇచ్చి ఇందిరమ్మ గృహాలు నిర్మించాలని, అర్హులైన వారికి రేషన్ కార్డు లు ఇవ్వాలని, పోడుసాగుదార్లకు పట్టా హక్కు పత్రాలు ఇవ్వాలని, పోడు రైతులు వేసిన పంటలను ఫారెస్ట్ అధికారులు పీకేయడం వంటి వాటిని నిలిపేయాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన అన్ని వాగ్దానాలు అమలు చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.

# సమస్యలను 48 గంటల్లో పరిష్కరించాలి

● అధికారులతో సమీక్ష లో జిల్లా కలెక్టర్



**టీ మీడియా, ఆగస్టు 31, పెద్దపల్లి:**
22ఏ నిషేధిత భూములకు సంబంధించిన వ్యవహారాల్లో పూర్తి ఆధారాలు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడొద్దని స్పష్టం చేశారు.సోమవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి 22ఏ నిషేధిత భూముల జాబితాపై రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 22ఏ భూములకు సంబంధించి రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వస్తున్న ఫిర్యాదులు, భూముల రికార్డుల పరిశీలన, జాబితాలో చేర్పు, తొలగింపు ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో విస్తృతంగా సమీక్షించారు.

ప్రతి భూమికి స్పష్టమైన ఆధారాలు ఉండాలి
22ఏ నిషేధిత జాబితాలో చేర్చే ప్రతి భూమికి స్పష్టమైన ఆధారాలు, సంబంధిత రికార్డులు ఉండాలని కలెక్టర్ సూచించారు. ఏదైనా ప్రైవేట్ భూమి పొరపాటున 22ఏ నిషేధిత జాబితాలో నమోదైనట్లు నిర్ధారణ అయితే, సర్వే నంబర్ వారీగా తొలగింపు జాబితాను రూపొందించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. భూములను 22ఏ జాబితాలో చేర్చే సమయంలో అనుసరించే విధానాన్నే తొలగింపు ప్రక్రియలోనూ పాటించాలని తెలిపారు. జాబితా నుంచి తొలగించే ప్రతి సర్వే నంబర్‌కు నిర్దిష్ట కారణాలు, స్పష్టమైన రిమార్కులు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.

48 గంటల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు
నిజమైన ప్రైవేట్ భూములు పొరపాటున 22ఏ జాబితాలో నమోదై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే, వారి సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని 48 గంటల్లో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 22ఏ సమస్యలను పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. 22ఏ భూములకు సంబంధించిన ఫిర్యాదులపై రెవెన్యూ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# జలహక్కులపై ప్రభుత్వం స్పందించాలి

● మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 31, వనపర్తి.:**
కృష్ణా నది వరద జలాల వినియోగం కోసమే నిర్మించిన వెలుగొండ ప్రాజెక్టుకు నికర జలాలను వినియోగించడాన్ని తెలంగాణ ప్రభుత్వం అడ్డుకోవాలని, ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం వహిస్తోందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డితో కలిసి ఆయన సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా, ప్రాజెక్టుల నిర్మాణం, రాష్ట్ర హక్కుల అంశాలను వైట్‌బోర్డుపై చిత్రాలతో సుమారు రెండు గంటల పాటు వివరించారు. వెలుగొండ ప్రాజెక్టుకు కృష్ణా వరద జలాలను మాత్రమే వినియోగించాలన్న నిబంధన ఉందని, అయితే నికర జలాల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ, ముఖ్యంగా పాలమూరు ప్రయోజనాలను కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు.

పాలమూరు ప్రాజెక్టు పనులు 90 శాతం
పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 2023 నాటికే సుమారు 90 శాతం పూర్తయ్యాయని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పంపింగ్ స్టేషన్లు, నాలుగు రిజర్వాయర్లు, టన్నెల్‌లతో పాటు ప్రధాన పనులు పూర్తయ్యాయని తెలిపారు. నార్లాపూర్-ఏదుల లింక్ కెనాల్ సహా మిగిలిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వేగంగా పూర్తి చేయడం లేదని విమర్శించారు. ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోస్తే పాలమూరు జిల్లాలో పెద్ద ఎత్తున నీటి నిల్వ సామర్థ్యం పెరిగేదని అన్నారు. ప్రాజెక్టు పనులు ఆలస్యమైతే ఇతర రాష్ట్రాల ప్రయోజనాలకు అవకాశం కలుగుతుందని ఆరోపించారు.

తెలంగాణ జలహక్కులపై పోరాటం
కల్వకుర్తి ఎత్తిపోతల పథకం సామర్థ్యం, జూరాల వద్ద వరద జలాల వినియోగం, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు తదితర అంశాలను నిరంజన్ రెడ్డి ప్రస్తావించారు. గతంలో తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం తాము పోరాడామని పేర్కొన్నారు. తెలంగాణ జలహక్కులపై అవగాహన లేకుండా నిరాధార ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. పాలమూరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు సాగునీటి ప్రాజెక్టులను తీసుకొచ్చామని ఆయన అన్నారు.

# కలెక్టరేట్ ఎదుట సీపీఎం ధర్నా

● సర్వే నివేదికను సబ్ కలెక్టర్ కు అందజేత



**టీ మీడియా, ఆగస్టు 31, ఖమ్మం :**
ఖమ్మం జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, హాస్టళ్లు, కళాశాలల్లో నెలకొన్న తీవ్రమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . సమస్యలు పరిష్కారం కోరుతూ తొలుత జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో సిపిఐ ( ఎం) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వే నివేదికను, వినతిపత్రాన్ని జిల్లా సబ్ కలెక్టర్ డాక్టర్ శ్రీజకు అందజేశారుసిపిఎం పార్టీ జిల్లా నాయకులు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన ధర్నా లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె డాక్టర్ నియమించాలని, ఎమ్మారై స్కానింగ్ ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.క్యాన్సర్ హాస్పిటల్ ఏర్పాటు చేసి డాక్టర్ నియమించాలన్నారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్,పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీనివాసరావు, బొంతు రాంబాబు. భూక్యా వీరభద్రం,బండి పద్మ,మెరుగు సత్యనారాయణ,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి, తుమ్మ విష్ణు, షేక్ బషీర్, నందిపాటి మనోహర్,దుగ్గి కృష్ణ, భూక్యా శ్రీనివాస్,దొంగల తిరుపతిరావు,గొడవర్తి నాగేశ్వరావు, నండ్ర ప్రసాద్, ఊరిడి సుదర్శన్ రెడ్డి, కొమ్ము శ్రీను, పిన్నింటి రమ్య, ఎస్.కె మీరా,మెరుగు రమణ,తాళ్లపల్లి కృష్ణ, జాజిరి శ్రీను,సుంకరి సుధాకర్, బంధం శీను, తోటకూరి రాజు, కెవి రెడ్డి, వడ్లమూడి నాగేశ్వరావు,నాగుల్ మీరా, రామలింగేశ్వర రావు, మాదాల వెంకటేశ్వరరావు, జాజిరి జ్యోతి, సత్తుపల్లి టౌన్ సెక్రెటరీ సరేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్‌లో పేరుకే మంత్రులు

● ఎమ్మెల్యే కూనంనేని కామెంట్స్



**టి మీడియా , ఆగస్టు 31 , హైదరాబాద్ బ్యూరో :**
కాంగ్రెస్ సర్కార్ పని తీరు ఎలా ఉందో మరోసారి తెలియజేసేలా సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ.. బడ్జెట్‌లో కేటాయింపులు జరిగితే వ్యవసాయ రంగానికి రూ.10 వేల కోట్లు, ఇరిగేషన్‌కు రూ.10 వేల కోట్లు, ఆర్అండ్‌బీకి రూ.10 వేల కోట్లు, మైనార్టీకి రూ.10 వేల కోట్లు అని ప్రకటించిన తర్వాత నువ్వు ఎంతైనా ఇవ్వు.. కేటాయించే అధికారం ఆ మంత్రి పరిధిలో ఉండాలి.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు పేరుకే ఉన్నారని ఎద్దేవా చేశారు .మంత్రులేమో మంజూరు చేస్తారు.. కానీ వారికి డబ్బులు విడుదల చేసే అధికారం లేదు. మంజూరు చేసేందుకు మళ్లీ వాళ్లు ఆర్థిక శాఖ మంత్రి చుట్టూ తిరగాల్సి వస్తుంది. అంటే ఈ మంత్రులు కూడా వాళ్ల దగ్గరకు వెళ్లాల్సి వస్తుంది. మంత్రులు పేరుకే.. వారంతా ఆర్థిక శాఖ మంత్రి చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు.మేం తిరిగినట్టుగా.. వాళ్ల డబ్బులు.. వాళ్ల శాఖ డబ్బులు.. ఒక్క పని అవడం లేదు. ఒక్క కాంట్రాక్టర్ ముందుకు రావడం లేదు. ఎవరూ ముందుకు రావడం లేదు..ఉన్న డబ్బులు కొద్దికొద్దిగా ఇస్తుర్రా అంటే లేదు.. అదేమంటే డబ్బుల్లేవంటారు.. డబ్బుల్లేవన్నప్పుడు బడ్జెట్ ఎందుకు పెట్టారు.. ఎంతో కొంత ఉంది కదా.. నీ ప్రాధాన్యతలేంటి..? ఆ డబ్బులు వీటికివ్వడం లేదు.. మీ ప్రాధాన్యతలు ఎక్కడో ఉన్నయంటూ ఆరోపించారు.

# నర్స్ శిరీష హత్య కేసులో షాకింగ్ ట్విస్ట్..!




● పోలీసుల అదుపులో ప్రధాన నిందితుడు

**టి మీడియా , ఆగస్టు 31 , హైదరాబాద్ బ్యూరో :**
తుక్కుగూడలో నర్సును దారుణంగా చంపేశాడో కిరాతకుడు. హాస్పిటల్ రూంలో స్నేహితురాలితో కలిసి ఉంటున్న యువతి ప్రాణాలు తీశాడో రాక్షసుడు. అర్ధరాత్రి ఒంటరిగా ఉన్న సమయంలో రూమ్‌లోకి ప్రవేశించిన సనావుల్లాఖాన్ అత్యాచారానికి యత్నించాడు. ప్రతిఘటించడంతో ఇనుప రాడ్‌తో ముఖంపై బాదాడు. బాధితురాలు కేకలు వేయడంతో విషయం బయటకు వస్తుందనే భయంతో గొంతు నులిమి హత్య చేసి అక్కడి నుంచి పరారయ్యాడు. హత్య అనంతరం పరారైన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లికి యువతి ఏడు నెలలుగా తుక్కుగూడలోని ఓ హాస్పిటల్‌లో నర్సుగా పని చేస్తోంది. ఎప్పటిలానే రాత్రి నిద్రపోయిన అమ్మాయి ఉదయం ఎంతకీ బయటకు రాకపోవడంతో తోటి సిబ్బంది రూమ్‌కి వెళ్లి తలుపులు కొట్టారు. లోపల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో కిటికీ లో నుంచి చూసి షాకయ్యారు. ముఖంపై తీవ్ర గాయాలతో, రక్తపు మడుగులో అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

పహడీషరీఫ్? పోలీసులు డాగ్, క్లూస్ టీమ్‌తో స్పాట్‌లో ఆధారాలు సేకరించారు. ఇనుప రాడ్డుతో ముఖంపై బలంగా కొట్టినట్లు ప్రాథమికంగా గుర్తించారు. కాళ్లపై కూడా తీవ్ర గాయాలున్నాయి. బాధితురాలి దుస్తులు, శరీరంపై ఉన్న గాయాలను బట్టి లైంగిక దాడి జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.

# లారీని ఢీకొట్టిన కారు

● ఇంజిన్‌లో చెలరేగిన మంటలు
● డ్రైవర్ సజీవదహనం



**టి మీడియా , ఆగస్టు 31 , విశాఖ :**
విశాఖ జిల్లా ఆనందపురం-అనకాపల్లి 16వ నంబరు జాతీయ రహదారిలోని ఆనందపురం-పెందుర్తి సర్వీస్ రోడ్డులో ఆదివారం అర్ధరాత్రి ఘోర ప్రమాదం జరిగింది. గండిగుండం పరిధి సత్తరువు కూడలి వద్ద అర్ధరాత్రి ముందు వెళ్తున్న లారీని కారు బలంగా ఢీకొంది. దీంతో కారు ఇంజిన్‌లో నుంచి మంటలు చెలరేగి క్షణాల్లో వాహనం మొత్తం దగ్ధమైంది. డ్రైవర్ బయటకు రాలేక కారులోనే చిక్కుకుని సజీవ దహనమయ్యాడు.

పూర్తిగా కాలిపోయిన కారు: సమాచారం అందుకున్న పోలీసులు, 108 సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకునేలోపే కారు పూర్తిగా కాలిపోయింది. ఆనందపురం ఎస్సై శివ సంఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. ప్రమాద సమయంలో కారు నంబర్ ప్లేట్ లారీకి చిక్కుకున్నట్లు గుర్తించారు. దాని ఆధారంగా మృతుడి వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇదిలా ఉండగా మరోవైపు తిరుపతి జిల్లా చంద్రగిరి మం. భాకరాపేట రహదారిలో కొండగుట్టను ఢీకొని పైపుల లోడుతో వెళ్తున్న లారీ దగ్ధమయ్యింది. మహారాష్ట్రలోని బరంపూర్ నుంచి తిరుపతి వైపు వస్తుండగా ఈ ఘటన జరిగింది. సకాలంలో కిందకు దూకి లారీ డ్రైవర్ ప్రాణాలు దక్కించుకున్నాడు.